ప్రజాశక్తి

మంగళవారం 1 అక్టోబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కలెక్టరేట్ వద్ద అర్జీలు అందజేసేందుకు వచ్చిన వరద బాధితులు

కలెక్టరేట్ కిక్కిరిసింది

- వరద బాధితుల నుండి ఫిర్యాదుల వెల్లువ
- సర్వం కోల్పోయినా పైసా రాలేదు
- నష్టం అంచనా ఎక్కడ వేశారు ?
- అధికారులను నిలదీసిన వైనం
- సెంట్రల్ ఎంఎల్ఎ వైఖరిపై మండిపాటు
- సిపిఎం నేతలకు విన్నపాలు

ప్రజాశక్తి-విజయవాడ : సాయం అందని వరద బాధితులతో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఆవరణ కిక్కిరిసిపోయింది. తమకు సాయం అందలేదని ఆగ్రహిస్తూ వేలాది మంది బుడమేరు, కృష్ణానది వరద బాధితులు సోమవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చారు. "సర్వం కోల్పోయినా పైసా రాలేదు... నష్టం అంచనా ఎక్కడ వేశారు?" అంటూ అధికారులను ప్రశ్నించారు. బాధితుల ఆందోళనలతో కలెక్టర్ కార్యాలయ ఆవరణ మారుమోగింది. 'సర్వం కోల్పోయాం...కానీ ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదు... లక్షల్లో నష్టపోతే కనీసంగా ఎన్యుమరేషన్ జాబితాలో తమ పేర్లు నమోదు చేయలేదు" అని చెప్పేవారు కొందరైతే, ఆధార్‌కు, బ్యాంక్ నెంబర్‌కు లింక్ కాలేదని, పరిహారం తమ అకౌంట్లో పడలేదని మరికొందరు, గ్రౌండ్‌ఫ్లోర్లో ఉండి నష్టపోతే, ఎక్కడి నుంచో వచ్చిన అధికారులు కనీస సమాచారాన్ని తెలుసుకోకుండానే హడావుడిగా పైఫ్లోర్లో ఉంటున్నట్లు రాశారని (మిగతా 2లో)

వరద సాయంపై అఖిలపక్షం వేయండి

కలెక్టర్ సృజనకు సిపిఎం నేతల వినతి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి-విజయవాడ: వరద బాధితులు అందరికీ రెండు రోజుల్లో న్యాయం జరగాలని సిపిఎం నేతలు... ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనకు సోమవారం విన్నవించారు. వరద బాధితుల సమస్యలపై చర్చించడానికి తక్షణమే జిల్లాస్థాయి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాలు, కృష్ణానది, బుడమేరు వరదలతో నష్టపోయిన బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబురావు, డి.వి.కృష్ణ మాట్లాడుతూ నగరంలోని 32 డివిజన్లతో పాటు రూరల్ ఏరియాల్లోని వరద బాధితులందరికీ ఎన్యుమరేషన్‌లో చోటు చేసుకున్న లోపాలను సరిచేసి, అందరికీ లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కనీసం రూ.50 వేలకు తగ్గకుండా ప్రతి బాధిత కుటుంబానికి సాయం (మిగతా 2లో)

మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. కృష్ణాజిల్లాలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం మచిలీపట్నం మండలం చినపోతేపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణపై నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ క్రమంలో సేకరించిన వివిధ ఎలక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలను పరిశీలించారు. ఆయా వ్యర్థాల సేకరణకు పది మేజర్ పంచాయతీలలో ఏర్పాటు చేయనున్న కియోస్క్ సెంటర్లను కలెక్టర్ డికె బాలాజీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఇంట్లోనూ ఎలక్ట్రానిక్ వస్తువులు కొంతకాలం వినియోగించి పక్కన పడేయటంతో పెద్ద మొత్తంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయని, దీంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతిని భవిష్యత్తు తరాల వారి జీవితాలు అగమ్యగోచరంగా తయారయ్యేందుకు అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలు భూమిలో త్వరగా కలిసిపోయే వస్తువులు కాకపోవడంతో పర్యావరణానికి ముప్పుగా పరిణమించి మానవుని ఆరోగ్యంపై ఎన్నో దుష్ప్రభావాలను కలిగిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోనే తొలిసారిగా కృష్ణాజిల్లాలో ప్రతి ఇంటి (మిగతా 2లో)

మొక్కుబడి చర్చే...

- స్థాయి సంఘంలో పలు అంశాలు వాయిదా
- దసరా ఉత్సవాలకు ఆమోదం

ప్రజాశక్తి-విజయవాడ: చెత్త బరువు నిర్ధారణ చేసే వెయింగ్ బ్రిడ్జికి లక్షల్లో చెల్లించాల్సిన బకాయి సొమ్ము అంశాన్ని స్టాండింగ్ కమిటీ తిరస్కరించింది. వెయింగ్ బ్రిడ్జికి రెండు సంవత్సరాల పాటు చెల్లించాల్సిన బకాయిని నిలుపుదల చేయాలని స్థాయి సంఘం నిర్ణయం చేసింది. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన సోమవారం స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సభ్యులతో పాటు ఆయాశాఖల అధికారులు హాజరయ్యి పలు అంశాలపై చర్చించి నిర్ణయం చేశారు. ప్రస్తుత మారిన రాజకీయాల నేపథ్యంలో ఆయా అంశాలపై తూతూమంత్రంగా చర్చ జరిగినట్లు సమాచారం. గత వైసిపి అధికారంలో ఉన్న కాలంలో ఒక రకంగా...ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల్లో మరొక రకంగా స్టాండింగ్ కమిటీ సమావేశాల తీరు కూడా మారిందని అధికారులతో పాటు సభ్యులు సైతం వ్యక్తం చేస్తున్నారు. మొక్కుబడి సమావేశాలన్నట్లుగా తయారయింది. ఆయా ఆర్థిక పరమైన అంశాలపై లోతైనా చర్చ మచ్చుకైనా కనిపించడం లేదని పలువురు వ్యక్తం చేస్తున్నారు. సర్కిల్-3 పరిధిలో సేకరించిన చెత్తను గడిచిన రెండు సంవత్సరాల కాలంలో దాని బరువు నిర్ధారణ చేసేందుకు ప్రయివేటు వెయింగ్ బ్రిడ్జికి నెలకు రూ.1.20 లక్షలు చొప్పున రెండు సంవత్సరాల కాలానికి అయిన ఖర్చు రూ.28.80 లక్షల బకాయి సొమ్మును విఎంసి జనరల్ ఫండ్ నుంచి చెల్లించడానికి సమావేశం తిరస్కరించింది. నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసర పనులకు సంబంధించినఅంశాన్ని సైతం వాయిదా వేస్తూ సమావేశం నిర్ణయం చేసింది. సర్కిల్-2 ఇంజినీరింగ్ విభాగంఈ ఆర్థిక సంవవత్సరంలో గడిచిన ఆగస్టు 20 వరకు జరిగిన 25 వర్క్స్ ఒక్కొక్క వర్క్ రూ. ఐదు లక్షల లోపు నామినేషన్ పద్ధతిపై చేపట్టిన పనులకు సంబందించి వాయిదాపడింది. గడిచిన ఆగస్టు 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జనరల్, విద్య పద్దుల కింద జమా-ఖర్చుల వివరాలకు సంబందించిన అంశాన్ని కూడా సమావేశం వాయిదా వేసింది. బిఆర్‌టిఎస్ రోడ్డు మధురానగర్ శివాలయం వంతెన నుంచి పడవలరేవు వరకు రైవస్ కాలువ వడ్డున రూ.37.40 లక్షల అంచనా వ్యయంతో ఫుట్‌ఫాత్ నిర్మాణానికి విఎంసి జనరల్ ఫండ్ నుంచి ఖర్చు చేయాలని సమావేశం ఆమోదించింది. అలాగే బిఆర్‌టిఎస్ రోడ్డు మధురానగర్ శివాలయం వంతెన నుంచి పడవల రేవు వరకు రైవస్ కాలువ వడ్డున పెన్సింగ్ ఏర్పాటు చేయడానికి అయ్యే రూ.30.22 లక్షల అంచనా వ్యయాన్ని జనరల్ నిధుల నుంచి వెచ్చించాలని సమావేశం నిర్ణయం చేసింది. గత ఆరు సంవత్సరాల నుంచి ఇంజినీరింగ్ విభాగంలో టెక్నికల్ వర్క్ ఇనిస్పెక్టర్లగా పని చేస్తున్న బి రాజ్యలక్ష్మి, సిహెచ్ అహోజ్యసింగ్‌ల సేవలు వినియోగించు కోవడానికి మరో ఏడాది కాలం (ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 వరకు) పొడిగిస్తూ.. వేతనాల రూపంలో వీరికయ్యే రూ. 6.84 లక్షల అంచనా వ్యయాన్ని విఎంసి సాధారణ నిధుల నుంచి ఖర్చు చేస్తూ సమావేశం నిర్ణయం చేసింది. ఈ నెల 3 నుంచి ప్రారంభమవుతున్న దసరా నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా తాగునీరు ఏర్పాటు చేయడానికి దేవస్థానం నుంచి వచ్చిన నిధులలో నుంచి వెచ్చించడానికి రూ.1.54 కోట్ల అంచనా వ్యయానికి సంబంధించి ర్యాటిఫై చేస్తూ తీర్మానం చేశారు. అలాగే దసరా ఉత్సవాల సందర్భంగా 13 రోజుల పాటు రోజుకు 400 మంది రోజు వారీ కార్మికులతో శానిటేషన్ పని చేయించడానికి అయ్యే రూ.27.30 లక్షల అంచనా వ్యయాన్ని ఆమోదిస్తూ సమావేశం నిర్ణయం చేసింది.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించండి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు

విజయవాడ ధర్నాచౌక్‌లో ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులు, సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ పరిశ్రమల్లో, సంస్థల్లో పనిచేస్తోన్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కనీస వేతనం అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్స్ డేలో భాగంగా సోమవారం విజయవాడ ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించారు. కార్మికులనుద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడుతూ పరిశ్రమల్లోని కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనాలు, పని గంటలు, సెలవులు వంటి ఎలాంటి సౌకర్యాలకు నోచుకోకుండా యంత్రాల్లా పని చేస్తున్నారని విమర్శించారు. పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యుటీ లాంటివి అమలు కావడంలేదన్నారు. కాంట్రాక్టర్లు కార్మికుల్ని దోపిడీ చేస్తూ అత్యధిక లాభాలు గడిస్తున్నారని చెప్పారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. పరిశ్రమల్లో తనిఖీలు లోపించడంతో తరచూ ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆర్మీ, రక్షణ, రైల్వే, విద్యుత్ వంటి కీలక రంగాలతో సహా అన్నింటిలో కార్మికులను తాత్కాలిక పేర్లతోనే పని చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి రెండూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేశాయని విమర్శించారు. ఔట్సోర్సింగ్, ఆప్కాస్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 2008 నుండి అమలైన మినిమం టైం స్కేల్‌కు తిలోదకాలు ఇస్తూ గతంలోనే టిడిపి ప్రభుత్వం జిఒ 151 విడుదల చేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం కూడా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నెలకు రూ.5 వేల నుండి రూ.13 వేలకు మినిమం టైమ్ స్కేల్ కన్నా తగ్గించి జిఒ 7ను విడుదల చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ సొసైటీలు, యూనివర్సిటీలు, స్థానిక సంస్థలు, టిడిడి వంటి ధార్మిక సంస్థల్లోని నాన్ పర్మినెంట్ ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పర్మినెంట్ చేయాలని తదితర సమస్యలను పరిష్కరించపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కోశాధికారి కెఆర్‌కె మూర్తి, రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, ఆర్.వి.నరసింహారావు, రాష్ట్ర నాయకులు ఇ.వి.ఎల్ నరసింహులు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు ఎ.కమల, ఎం.మహేష్, సిహెచ్.సుధాకర్, ఇ.వి.నారాయణ, కె.దుర్గారావు, నాయకులు ఎం.సోమేశ్వరరావు, ఎం.బాబురావు, ఎల్.రాజు, ఇ.వి.రాజు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో అడుసుమిల్లికి శాశ్వత స్థానం

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : ప్రజా ప్రతినిధిగా, రాజకీయ విశ్లేషకునిగా అడుసుమిల్లి జయప్రకాష్ ప్రజల మనస్సుల్లో శాశ్వతంగా నిలిచిపోతారని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయిడు అన్నారు. సోమవారం నగరంలోని శేషసాయి కళ్యాణమండపంలో

మాజీ ఎంఎల్‌ఎ అడుసుమిల్లి జయప్రకాష్ సంతాప కార్యక్రమం, పెద్దకర్మ నిర్వహించారు. పలువురు ప్రముఖులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయిడు మాట్లాడుతూ విజయవాడ ప్రత్యక్ష రాజకీయలలో క్రియాశీలక పాత్ర పోషించారని, తుది శ్వాస విడిచే వరకు బెజవాడ రాజకీయాల్లో తనవంతు పాత్రను పోషించారన్నారు. టిడిపి తొలి శాసనసభ్యులలో ఒకరిగా ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన పాత్రను పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ, మచిలీపట్నం ఎంపిలు ఎంపి కేశినేని శివనాథ్, వల్లభనేని బాలశౌరి, ఎంఎల్‌ఎలు మండలి బుద్ధ ప్రసాద్, గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్, వెనిగళ్ల రాము, మాజీ ఎంపి కెవిపి రామచంద్రరావు, మాజీ మంత్రి వడ్డే శోభనాదేశ్వరరావు, మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ రావు, మాజీ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు, అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ దళిత కవియిత్రి విజయభారతికి నివాళి

ప్రజాశక్తి-విజయవాడ : ఇటీవల హైదరాబాద్‌లో తుది శ్వాస విడిచిన ప్రముఖ దళిత కవయిత్రి డాక్టర్ బోయి విజయభారతి సంస్మరణ సభ సోమవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో గోళ్ల నారాయణరావు అధ్యక్షతన

జరిగింది. ఈసభలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, మాజీ ఎంఎల్‌సి జల్లి విల్సన్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, డాక్టర్ వెంకయ్య, సుమమాల కార్యదర్శి శిఖినం షాలోంరాజు, ఎపి ఎస్‌సి వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు బి.మురళీకష్ణ, కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు, నాయకులు సిహెచ్.శ్రీనివాస్ తదతరులు పాల్గొని నివాళులర్పించారు.

వరద సాయంపై అఖిలపక్షం వేయండి

చేయాలని కోరారు. బాధితులందరికీ న్యాయం చేయకపోతే వారిని కలుపుకుని ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

న్యాయం చేస్తాం : జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన

సిపిఎం నేతలు ఇచ్చిన వినతిపత్రంపై స్పందిస్తూ కలెక్టర్ స్పందిస్తూ... ప్రతి వరద బాధితుడికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బాధితుల వద్ద నుంచి వినతిపత్రాలను స్వీకరించి, వాటిని విచారించి తగిన న్యాయం చేస్తామన్నారు. భూములు కోతకు గురైన బూదవాడ, పైడూరుపాడు, కవులూరు, పైడూరుపాడు తదితర గ్రామాలను ప్రత్యేకంగా పరిగణించి న్యాయం చేస్తామన్నారు. దెబ్బతిన్న కార్లు, టాక్టర్ల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నుంచి ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం చేపట్టిందన్నారు. పోతేపల్లి గ్రామంలో జ్యూయలరీ పార్క్ కారణంగా భూగర్భ జలాలు కలుషితం అయ్యాయని, త్వరలో నీటి శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరిస్తామని అన్నారు. జిల్లా పంచాయతీ అధికాణి జె.అరుణ మాట్లాడుతూ ఇప్పటివరకు గ్రామ పంచాయతీల నుంచి 9.65 టన్నులు, మున్సిపాలిటీల నుంచి 1.71 టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమనాయుడు, హోమ్ ల్యాండ్ ఎన్విరో ఇంజనీర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి సుమన్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యం, కూటమి నాయకులు బండి రామకృష్ణ, కాటం మధు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

కలెక్టరేట్ కిక్కిరిసింది

ఇంకొందరు... ఇలా వేలాది మంది బాధితులు కలెక్టరేట్ వచ్చి కన్నీటి పర్యంతమయ్యారు. సెంట్రల్ ఎంఎల్ఎ వైఖరిపై బాధితులు మండిపడ్డారు. బాధితుల రాకతో కలెక్టరేట్, బందర్ రోడ్డు, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. బాధితులకు చెందిన ద్విచక్ర వాహనాలు బారులు తీరాయి. బాధితులకు ఏం సమాధానం చెప్పాలో కూడా అధికారులకు పాలుపోలేదు. ప్రజలకు ఎక్కడ సమాధానం చెప్పాల్సి వస్తోందని, ఎక్కడ తమను నిలదీస్తారేమోనని అధికారులు ఆందోళనకు గురై ఒకింత జాగ్రత్త పడాల్సి వచ్చింది. చివరికి పోలీసులను సైతం ప్రజలు నిలదీశారు.

"మాది గ్రౌండ్ ఫోర్... పిల్లల పుస్తకాల దగ్గర నుంచి అన్ని రకాల సామానున్లు, ఇంట్లో సరుకులు, ఫర్నీచర్ అన్నీ వరద నీటిలో మునిగి దెబ్బతిన్నాయి... కట్టుబట్టలతో బయటపడ్డాం, వరద పోయిన తర్వాత వేరే చోట తలదాచుకున్నాం... పెద్దఎత్తున నష్టపోతే ఏమీ జరగనట్లు అధికారులు రాశారు" అని సింగ్‌నగర్ 255 సచివాలయం పరిధిలోని వడ్డెర కాలనీకి చెందిన పర్సా నిర్మల ఆవేదన వ్యక్తంచేసింది. ఏమీ నష్టం జరగనట్లు రాయవడంతో నష్ట గణన జాబితాలో తమ పేరు లేదని, జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ వారం రోజుల నుండీ తిరుగుతున్నా ఏ ఒక్కరూ కూడా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. చివరికి కలెక్టరేట్లో వినతిపత్రం రాసిపోతున్నానని ఆమె తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్లో నివాసముంటూ వరద నీటిలో అన్నీ కోల్పోయి...ఎట్టకేలకు ప్రాణాలు కాపాడుకొని బయటపడితే తాము పైఫోర్లో ఉంటున్నట్లు ఏలూరు నుంచి వచ్చిన అధికారులు నమోదు చేశారంటూ భాగ్యలక్ష్మి అనే మహిళ కన్నీటి పర్యంతమైంది. వరద నీటికి సర్వం కోల్పోయి కోలుకోలేని విధంగా నష్టపోతే తమ పేరు రాయలేదని ఎన్.అంజనా కుమారి పేర్కొంది. ఇల్లు మొత్తం జలమయమై సామాన్లన్నీ దెబ్బతిన్నాయని, అయినా అధికారులు తమను గుర్తించలేని 32వ డివిజన్ మధ్యకట్టకు చెందిన షేక్ సైదాబి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఇలా వేలాది మంది బాధితులు...ముఖ్యంగా మహిళలు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్‌కు సోమవారం తరలివచ్చి తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్లో జరిగిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో కలెక్టరేట్‌కు సింగ్‌నగర్‌తోపాటు పలు వరద ప్రభావిత ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చి అధికారులకు అర్జీలను ఇచ్చారు. అక్కడ తమకు కనిపించిన అధికారులకు, రాజకీయ నాయకులకు తమ గోడు చెప్పుకున్నారు. పుట్టపగిలితే చెదలు బయటకొచ్చినట్లు భారీ సంఖ్యలో కలెక్టరేట్‌కు వరద బాధితులు తరలిరావడంతో ఆ ప్రాంతం కిక్కిరిసిపోయింది. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులపై బాధితులు శాపనార్థాలు పెట్టారు. అంతా బాగున్నట్లుగా, అందరూ సంతోషంగా ఉన్నట్లుగా రాశారని, తామంతా ఎక్కడ బాగున్నామని మండిపడ్డారు. ఓవైపు ఇళ్లు, మరోవైపు ఇళ్లలోని సామాన్లతోపాటు అన్ని రకాలుగా నష్టపోయాని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నీ కోల్పోయి, వీధుల పాలైనా ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని, అధికారులు సరిగా ఎన్యుమరేషన్ చేయలేదని మహిళలు మండిపడ్డారు. సెంట్రల్ ఎంఎల్ఎ బొండా ఉమా వైఖరిపైనా అనేక మంది మండిపడ్డారు. తమను కనీసం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులు అక్కడ ఉన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావుకు చెప్పుకున్నారు. అధికారులు వచ్చినప్పుడు పనికి వెళ్లినా ఎవరూ ఉండటం లేదని రాశారని పలువురు వివరించారు. పిల్లల పేర్లు నమోదు చేసి, పెద్దల పేర్లు రాయలేదని మరికొందరు పేర్కొన్నారు. వరదల్లో ఆస్తి నష్టం జరిగి, నిలవ నీడలేక, వండు కోవడానికి కూడా వీలు లేక పిల్లలు పస్తులుంటే తమ ఎంఎల్ఎ కనీసంగా వచ్చిన పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కూడా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం చెందారు. సిపిఎం భోజనం కేంద్రాల వద్ద వారం పది రోజులపాటు భోజనాలు చేసి, తమ ప్రాణాలను నిలబెట్టుకున్నామని, వారే లేకపోతే పిల్లలు, వృద్ధులు, ఎంతో మంది ఇబ్బంది పడేవారమని అజిత్‌సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్, ఎల్‌బిఎస్ నగర్, పైపుల రోడ్డు ప్రాంతాలకు చెందిన పలువురు మహిళలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

CHANGE OF NAME

I, Syed Abdul Raheem, S/o.syed Chan Basha (old name) D.NO.14-7, Surya school opposite, Sanatha Nagar, Tulasi Nagar, Vijayawada (Urban)-520007, NTR District,Andhra Pradesh My Name has been changed to **Syed Abdur Raheem, S/o.Syed Chan Basha (New name)** .Hereafter my name is known as **Syed Abdur Raheem, S/o.Syed Chan Basha.**

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) MOVVA
O.S. 88/2021

Between :
Indian Bank Movva, rep by its Branch Manager, Movva .... Plaintiff
Vs
1) Davu Ranga Rao
2) Parise Sujatha .... Defendants

To,
D1 : Davu Ranga Rao, S/o Punnaiah, Hindu, aged about 60 years, Properties R/o D.No. 6-36, Pedasangallu Village, Movva Mandal, Krishna Dist.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాదికి దావా సమను నిమిత్తం ది. 1-10-2024 నాడు వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గానీ, లేదా మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకోగలరు. లేనియెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 1-10-2024
మొవ్వ
ది.27-9-2024

ఇట్లు
సనకా రఘురామప్రసాద్, బి.కాం., బి.ఎల్.,
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ నెం : 9949988835.

CHANGE OF NAME

I,KHAISAR JAHA W/o AKRAM MAHAMOD R/o D.No. 17-33/3, Madeena Residency , New Sanat Nagar, Kanuru, Krishna District-Pin -520007, A.P., India have changed my daughter name as AYAT AKRAM KALAM (old name) to AYAT KALAM, ((New name). Hereafter my daughter name is known as AYAT KALAM (New Name),

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, పిఠాపురం
O.S.S.R. No. 365/2024
I.A. No. 236/2024

Between:
Varada Y Latha Devi and another ***...Petitioners***
AND
Musinada Vasundara and Others ***...Respondents***

R-4: Nagumalli Veera Venkata Naveen, S/o. (late) Lakshmi Mohana Rao, Hindu, aged 37 years, R/o. D.No. 74-27-30/A, Velagapudi vari Street, Ayyappa Nagar, Vijayawada.

పై నెంబరు పిటిషన్‌లో 4వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు వార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకపోవడం వలన తిరిగి వచ్చుచున్నవి. కావున **ది. 28-10-2024** సం॥రం తేదీ ఉదయం **10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు వారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
పిఠాపురం **కె.మాణిక్యాలరావు**
28-9-24 అడ్వకేట్స్, రాజమండ్రి, పిఠాపురం

మాట్లాడుతున్న మాదాల వెంకటేశ్వరరావు

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ర్యాలీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో, వివిధ పథకాలలో, సొసైటీలలో, యూనివర్సిటీలు స్థానిక సంస్థలులలో, టిటిడీ వంటి ధార్మిక సంస్థలలో నాన్ పర్మినెంట్ ఉద్యోగులందరికి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, రెగ్యులర్ చేయాలని సిఐటియు కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని పిలుపులో భాగంగా మచిలీపట్నం సిఐటియు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుండి లక్ష్మీ టాకీస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం పోలి నాయుడు, జిల్లా ట్రెజరర్ బూర.సుబ్రహ్మణ్యం, మచిలీపట్నం మండల కార్యదర్శి సి హెచ్ జయరావు, ఆర్టీసీ హైర్ బస్ యూనియన్ నాయకులు ఎం రాము, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ధనికొండ నాగమల్లేశ్వరరావు, కృష్ణా యూనివర్సిటీ నాన్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగుల సంఘం నాయకులు సహాయ కార్యదర్శి ప్రసాద పాల్గొన్నారు.

4న గుడివాడలో జాబ్‌మేళా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ , జిల్లా ఉపాధి కల్పన శాఖ, డిఆర్‌డిఎ – సీడాప్, ప్రభుత్వ ఐ టి ఐ కళాశాల, గుడివాడ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 4 వ తేదీన శుక్రవారం గుడివాడ లోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో "జాబ్ మేళా" నిర్వహించ నున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు గుడివాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. గౌరీమణిలు సోమవారం సంయుక్తంగా ఓ ప్రకటనలో తెలియ జేసారు. ఈ ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 98488 19682 లేదా 96666 54641 నంబర్లను సంప్రదించాలన్నారు.

నియోజకవర్గ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ నియోజకవర్గ స్థాయి పోటీలకు సోమవారం సెలక్షన్ నిర్వహించారు. ఆరు మండలాల నుండి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఒక్కొక్క క్యాటగిరికి ఐదుగురు చొప్పున ఎంపిక చేసి త్వరలో జరగబోయే జిల్లాస్థాయి పోటీలకు అవనిగడ్డ నియోజకవర్గం నుంచి జట్టులను పంపుతున్నట్లు నియోజకవర్గ స్థాయి ఇన్చార్జ్ కోసూరి పూర్ణ తెలిపారు. ఈ ఆటల పోటీలు సెలక్షన్ కమిటీ మునగాల ఉదయ్ కుమార్, సనక శ్రీకాంత్, అమ్ముల భాను ప్రకాష్ వివిధ పాఠశాల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే అండర్ 17 బాయ్స్ విభాగంలో సయ్యద్ అబ్దుల్ రజాక్, పి రోహిత్, కళ్యాణ్, టి సుహాన్, యు చార్విష్, టి ప్రేమ సాగర్ ఎంపిక కాగా అండర్ 14 విభాగంలో కే లోకేష్ కే లక్ష్మణుడు, ఎం మణికంఠ, కే కార్తీక్, కె రాముడు ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్ 17 బాలికల విభాగంలో కే అక్షయ, ఏ మధుశ్రీ, ఎండి సుహాన్, ఆర్ విష్ణు ప్రియ, కె నాగసాయి ఎంపిక కాగా అండర్ 14 ఈ భాగంలో డి యామిని, ఎం ఐశ్వర్య ,కే రేచల్, జి మహేశ్వరి, ఏ రోషిని ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.

ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల సమస్యలను స్పష్టంగా తెలుసుకొని వాటిని చట్టపరిధిలో విచారించి న్యాయం అందించడానికి కృష్ణా జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసు కార్యాలయంతో పాటు సబ్ డివిజన్ పరిధిలో సర్కిల్ పరిధిలో స్టేషన్ పరిధిలో కూడా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అలాగే వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా విని చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

'మీకోసం'లో సమస్యలు వింటున్న ఎస్‌పి

రోడ్లపై కుక్కలను నియంత్రించాలి

కౌన్సిలర్ పిచ్చుక సతీష్ ఏఈతో మాట్లాడుతున్న దృశ్యం

ప్రజాశక్తి పెడన : మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్పర్సన్ కటకం నాగకుమారి అధ్యక్షతన సోమవారం జరిగింది. పట్నంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో 12, 21 వార్డుల కౌన్సిలర్లు మట్ట శివ పావని పిచ్చుక సతీష్ లు ఆందోళన వ్యక్తం చేశారు. కుక్కలు కరవడంతో గాయపడ్డ బాధితులు ఆస్పత్రుల పాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ ఎం. గోపాల్ రావు మాట్లాడుతూ కోర్టు తీర్పును అనుసరించి కుక్కలను చంపడం వేరే చోటకు తరలించడం వంటివి చేయడం చేయకూడదన్నారు. వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించాలని కోర్టు ఆదేశించిందన్నారు. కాగా పట్నంలో ఆవుల సంచారాన్ని అరికట్టాలని శివ పావని కోరారు. మంద మందలుగా సంచరిస్తున్న ఆవుల వల్ల పట్నంలో తరుచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో అజెండాలోని 9 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. టిపిఓ సుజనా కుమారి, ఏఈ రామాంజనేయులు, శానిటరీ ఇన్స్పెక్టర్ హరి కిషోర్ ఆర్ ఐ పామర్తి వెంకటేశ్వరరావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ఎస్‌పికి సర్పంచులు వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు రూరల్ పోలీస్ స్టేషన్ కంకిపాడు సర్కిల్ పరిధిలో ఉండటం వల్ల మండల గ్రామాల ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని సర్పంచులు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావుకు మొరపెట్టుకున్నారు. కాకానినగర్ సమీపాన నిర్మాణం కొన్ని సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలచిన రూరల్ పోలీస్ స్టేషన్, సీఐ కార్యాలయ భవనాన్ని సోమవారం పరిశీలించేందుకు వచ్చిన ఎస్పీని జబర్లపూడి, సాయిపురం సర్పంచ్లు సూరపనేని ప్రసాద్, జాన్సాప్, మండల టిడిపి అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, కాటూరు నాయకుడు హరీశ్ తదితరులు కలిసి రూరల్ స్టేషన్ను ఉయ్యూరు సర్కిల్లో కలపాలని కోరారు. గ్రామాల ప్రజలకు కంకిపాడు సర్కిల్ కార్యాలయానికి వెళ్లడాని అసౌకర్యంగా ఉందని విజ్ఞప్తి చేశారు. ఈవిషయమై ఉన్నతాధికారుల దష్టికి తీసుకు వెళ్లి త్వరలో అందరికి ఆమోదయోగ్యంగా నిర్ణయం తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు.

రేపటి నుంచి ఉచిత యోగా శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : అక్టోబర్ 2వ తేదీ బుధవారం ఉదయం స్థానిక లయన్స్ సేవా భవనంలో ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు లయన్స్ వైపిసి ప్రసాద్ తెలిపారు. ఈ శిక్షణా తరగతులను జిల్లా లయన్స్ గవర్నర్ గద్దె శేషగిరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారు. జిల్లా యోగ కోఆర్డినేటర్ లయన్స్ అంకాల సత్యనారాయణ, యోగ మిత్ర కెడిఎన్‌వి శ్రీనివాస్, సీనియర్ యోగ మాస్టర్ గురు వెల్లి కృష్ణ, యోగా ట్రైనర్ మువ్వల చిన్న రాయుడు, శ్రీనివాస్ మన సేవా సంఘం అధ్యక్షులు చందన శ్రీనివాస్ తదితరులు పాల్గొంటారు.ఈ శిక్షణ తరగతుల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

సృజనాత్మకత పెంపునకు ప్రదర్శనలు దోహదం

ప్రజాశక్తి-ఉంగుటూరు : విద్యార్థుల ఆలోచనలకు మరింతగా పదును పెట్టి వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇటువంటి ఎగ్జిబిషన్ ప్రదర్శనలు దోహదం చేస్తాయని ఉంగుటూరు ఎంఇఓ 2 సాంబశివరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో విద్యార్థిని, విద్యార్థులు వ్యర్థాలతో వివిధ రకాల కళాకృతులు, బొమ్మలు ప్రదర్శన (ఎగ్జిబిషన్) నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సాంబశివరావు మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న వ్యర్థాలను సేకరించి ఇళ్లల్లో అందంగా ఆకర్షణీయంగా కనబడేలా మార్చుకునే విధంగా వివిధ రకాల కళాకృతులు బొమ్మలు తయారు చేయడం విద్యార్థి దశలో అలవాటు కావడం అనేది వారిలో దాగివున్న ప్రతిభకు నిదర్శనం అన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న వారిలో పదిమందిని ఎంపిక చేసి వారిని జిల్లా స్థాయిలో జరిగే ప్రదర్శన పోటీలకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం. సి హెచ్ అనిత, తరిగొప్పుల హైస్కూల్ ఇన్చార్జి హెచ్ ఎం పసుపులేటి ప్రసాదరావు, ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పులి శ్రీనివాసరావు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పీడీ మారుతికి సత్కారం

ప్రజాశక్తి-ఘంటసాల : విజయవాడలో ఆదివారం జరిగిన మేజర్ ధ్యాన్ చంద్ స్మారక క్రీడా పురస్కారం అందుకున్న గోగినేనిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్(పీడీ) గరికపాటి మారుతికి సోమవారం పాఠశాలలో సిబ్బంది అభినందన కార్య క్రమం ఏర్పాటు చేసి సత్కరించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు తమ్మన వేణుగోపాలరావు మాట్లాడుతూ పీడీ మారుతి సేవలు ప్రశంసించదగ్గవని, క్రీడారంగంలో మారుతికి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉందని సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు జి.మారుతి కి శుభాకాంక్షలు తెలిపారు.

కిడ్నీ బాధితుడికి సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి : రెండు కిడ్నీలు పాడైపోయి చికిత్స పొందుతున్న చల్లపల్లికి చెందిన అబ్దుల్ సుభాన్‌కు చల్లపల్లి వాసి హైదరాబాదులో స్థిరపడిన మహమ్మద్ ఎహియా రూ. 50 వేలు ఆర్థిక సాయం అందించారు. కిడ్నీలు పాడైపోయిన విషయాన్ని తెలుసుకున్న మహమ్మద్ ఎహియా ఈ సాయాన్ని అందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజశేఖర్ (ఫైల్)

ప్రజాశక్తి-గన్నవరం : పొట్టిపాడు గ్రామానికి చెందిన కాటూరి రాజశేఖర్ మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తుండగా వెనక నుండి లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే చనిపోయిన సంఘటన సోమవారం జరిగింది. మృతుడు దావాజీగూడెంలో ఉన్న వాళ్ళ చెల్లిని చూసి రావడానికి అని వెళ్లి తిరిగి పొట్టిపాడు వస్తుండగా మధ్యాహ్నం సుమారు ఒంటి గంటన్నర సమయంలో పద్మజా లేబరేటరీస్ వద్దకు వచ్చేసరికి కర్నాటక రాష్ట్రానికి చెందిన కంటైనర్ లారీ తన బైకునువెనుక నుంచి ఢీ కొట్టి, అతనిపై నుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే చనిపోయాడు. మతుని భార్య కాటూరు ఝాన్సీ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆత్కూరు ఎస్సై సురేష్ తెలిపారు. మతుడు తాపీ మేస్త్రీగా పని చేస్తున్నాడు. ఒక కొడుకు, కూతురు ఉన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆదివారం రాత్రి గుంటూరు జిల్లా వైపు నుంచి కారులో వస్తుండగా భట్టిప్రోలు అడ్డ రోడ్డు నుంచి ప్రధాన అర్ధదారిపైకి దూసుకు వచ్చిన ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఆయన తీవ్ర గాయాలకు గురయ్యారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అవ్వగా సకాలంలో ఎయిర్ బ్యాగ్స్ తీర్చుకోవడంతో చిట్టిబాబు ప్రాణాలతో బయటపడ్డారు. స్థానికులు హుటాహుటిన రేపల్లె ఆసుపత్రికి తరలించి చికిత్స అందించి ఉదయం అవనిగడ్డ ఇంటికి చేర్చారు. విషయం తెలిసిన వెంటనే నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం చిట్టి బాబును పరామర్శించారు. అలాగే నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ఆయన అభిమానులు స్నేహితులు పరామర్శించారు

ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీ 100 అడుగుల రోడ్డులో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గంగాధరరావు, తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ రావు, సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ సి.హెచ్. శ్రీనివాసరావు, సిఐ యస్. వెంకట నారాయణ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ కార్యాలయంలో ఉచిత హోమియో వైద్య శిబిరము సోమవారం నిర్వహించారు.ఈ శిబిరంలో హోమియో వైద్య నిపుణులు మణికంఠ రోగులకు సేవలు అందించారు. ఈ ఈ శిబిరంలో 45 మందికి పరీక్షించి మందులు పంపిణీ చేశారు. దింటకుర్తి జ్యోతి, సత్యవాణి, కుసుమ, శ్రీదేవి, ద్రోణ శిబిరాన్ని పర్యవేక్షించి రోగులకు సేవలు అందించారు.

దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న దేవస్థానం కమిటీ సభ్యులు

3 నుంచి శ్రీ మహాలక్ష్మి దేవస్థానంలో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దసరా మహోత్సవాలు అక్టోబర్ 3 నుండి 12 వరకు చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి దేవస్థానంలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పి.సి) చెప్పారు. ఈ సందర్భంగా సోమవారం దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దసరా రోజుల్లో పలువురు ప్రముఖులు అమ్మవారి దర్శనానికి విచ్చేయనున్నట్లు చెప్పారు. అక్టోబర్ 3నుండి 12వ తేదీవరకు వివిధ అవతారాలతో యాత్రికులకు దర్శనమిస్తారని చెప్పారు. అక్టోబర్ 14వ తేదీ సోమవారం మధ్యాహ్నం దేవస్థానం ప్రాంగణంలో యాత్రికులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు పనుకు రమ, తమ్మిన సూర్యకుమారి, కామందుల నరసింహారావు, ఈది ఎల్లా రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, గూడేల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో 'స్వచ్ఛతాహి సేవ'

ప్రజాశక్తి - మైలవరం : స్వచ్ఛతా హిసేవలో భాగంగా స్థానిక డాక్టర్ లకిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్ల రవి, ఎన్‌ఎస్‌ఎస్ యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లకు స్వచ్ఛభారత్ ప్రాముఖ్యతను వివరించారు. అక్టోబర్ రెండో తేదీ వరకు స్వచ్ఛభారత్ కార్యక్రమాలను కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వి.పనికుమార్, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ మన్నే స్వామి, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

అమెజాన్‌లో ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :
ఉద్యోగ అవకాశాలను విస్తతం చేసేందుకు: కార్మిక, ఉపాధి శాఖతో అమెజాన్ అవగాహన ఒప్పం దం కుదుర్చుకున్నట్లు అమెజాన్ ప్రతినిధి కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. తన స్టాఫింగ్ ఏజెన్సీలు అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను పోస్ట్ చేసేందుకు నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్సీఎస్) పోర్టల్‌ను వినియోగించుకునేందుకు ఒప్పంద పత్రంపై సంతకం చేశామని తెలిపారు. నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్ నుంచి అందుబాటులో ఉన్న ఉద్యోగాలు, సోర్స్ వివరాలను అభ్యర్థులకు తెలియ జేసేందుకు అమెజాన్ ఇండియా, స్టాఫింగ్ ఏజెన్సీలకు ఈ ఒప్పందం సహాయ పడుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకు నేం దుకు కూడా ఇది వీలు కల్పిస్తుందని తెలిపారు.

ప్రజల భాగస్వామ్యంతో పారిశుధ్యం మెరుగుదల : కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : శానిటేషన్ మెరుగుదలకు నగర ప్రజల భాగస్వామ్యం అవసరమని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత గురించి ప్రజలకు మరింత అవగాహన కల్పించేలా సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా మారీస్ స్టెల్లా కాలేజ్ వద్ద షాపర్స్ స్టాప్ మాల్, గురునానక్ కాలనీ లోని ఉషోదయ సూపర్ మార్కెట్ వద్ద, పంట కాలవ రోడ్డు దగ్గర నారాయణ స్కూల్, వన్‌టౌన్ గాంధీజీ హై స్కూల్, నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద సెల్ఫీ స్టాండ్లను ఏర్పాటు చేశారు. ఈ సెల్ఫీ స్టాండ్ ల ద్వారా ప్రజలు సెల్ఫీ దిగడమే కాకుండా స్వచ్ఛత వైపు వారి మద్దతుని చాటి చెప్పారు. నాలుగవ డివిజన్, శ్రీనివాసనగర్, బ్యాంక్ కాలనీలో ప్రజలకు స్వచ్ఛత హీసేవ కార్యక్రమం గురించి అవగాహన కల్పించేందుకు కళా జాతర బృందం చే ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఈ బృందం ప్రజలకు అర్థమయ్యేలా కళ ద్వారా నాట్యమాడుతూ బురకథ చెబుతూ, పరిసరాల పరిశుభ్రత, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, స్వచ్ఛత, కాలుష్యాన్ని తగ్గించటం, ప్రజలు చేయవలసిన పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఇలాంటి విషయాలపై నాటకం ద్వారా నాట్యం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ జానకిరామ్, సానిటరీ సెక్రటరీలు, స్వచ్ఛ సర్వేక్షన్ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పారిశుధ్య సిబ్బందికి విద్యార్థులు సన్మానం

ప్రజాశక్తి - భవానీపురం : విద్యాధరపురంలో గల దళవాయి సుబ్బరామయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. స్వచ్ఛత హీ సేవ 'కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం జాతీయ స్థాయిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాతంగి కోటయ్య అన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే అది అభివృద్ధికి, ఆరోగ్యానికి సరైన సూచిక అవుతుందని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండి పరిశుభ్రతను అలవర్చుకోవాలని, తద్వారా ఆరోగ్యం బాగుంటుందని, మన పాఠశాల మన నివాస ప్రాంతం మన ఊరు, మన జిల్లా, మన రాష్ట్రం, మన దేశం ఇలా ప్రతి చోటా ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తే అంతకు మించిన సంతోషకరమైన విషయం మరొకటి ఉండదన్నారు. ఇటీవల వరదలలో విశేష సేవ అందించిన విఎంసి పారిశుధ్య కార్యకర్త మరియ దాసు మరియు పాఠశాల పారిశుధ్య సిబ్బంది లక్ష్మి, అబీదాలను ఈ సందర్భంగా పాఠశాల

ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. పది రోజులుగా పాఠశాలలో విద్యార్థులు గీసిన చిత్రాల్లో ఉత్తమమైన వాటికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళీ ప్రసాద్, విజయలక్ష్మి, కొండలరావు రత్నబాబు తదితరులు పాల్గొన్నారు. ఇంకా ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు స్వచ్ఛ భారత్ గురించి సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న

ఎపిటిఎఫ్ నేతలపై ఫిర్యాదు

ప్రజాశక్తి - మైలవరం :
సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న ఎపిటిఎఫ్ (257) నాయకులపై చర్యలు తీసుకోవాలని మైలవరం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి (ఎపిజెఎసి) ప్రధాన కార్యదర్శిగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్‌ఎస్ ప్రసాద్‌ను ఎన్నుకోవడాన్ని జీర్ణించుకోలేని ఎపిటిఎఫ్ నాయకులు సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం చేస్తున్నారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ పదవి యుటిఎఫ్‌కు ఇవ్వడమేమిటని ప్రశ్నిస్తూనే... ప్రజలను రెచ్చగొట్టే విధంగా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని తెలిపారు. యుటిఎఫ్‌ను కించపరుస్తూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న నాయకులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.గంగరాజు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.తిరుపతిరావు, బి.వసంతరావు, నాయకులు ఎం శ్రీలక్ష్మి, పి.వెంకటేశ్వర రెడ్డి, బాలాజీ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొండెక్కిన కూరగాయల ధరలు

ప్రజాశక్తి - కంచికచర్ల : దసరా పండుగకు పక్షం రోజుల ముందుగానే నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులకు షాక్‌నిస్తున్నాయి. ఒక పక్క భారీ వర్షాలు, వరదల వల్ల పంటలు కోల్పోయి, ఇల్లు నీట మునిగి సామాన్య జనం విలవిల్లాడారు. వరదల నుండి కోలుకోక మునుపే నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయి. ప్రస్తుతం హోల్‌సేల్, రిటైల్‌లోనూ ధరలు అమాంతంగా పెరగటంతో ఈ ఏడాది దసరా పండుగ ఎలాగా అని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజుల తర్వాత నిత్యావసర సరుకుల ధరలు 20 శాతం నుండి 40 శాతం వరకు పెరిగాయి నూనె ధరలు లీటర్‌పై రూ.20-45 వరకు, ధరలు పెరిగాయి. వెల్లుల్లి కిలో రూ.300 నుంచి రూ.360, అల్లం కిలో రూ.100 నుంచి రూ.150, ఎండుమిర్చి రూ.200 నుంచి రూ.240, పెసరపప్పు రూ.150, మినపప్పు రూ.135, కందిపప్పు రూ.150 నుంచి 185కు పెరిగాయి. వేరు శనగ గుళ్ల 150,

ధర పలుకుతుంది. ఉల్లి ధరలు కేజీ రూ.60కి తగ్గడం లేదు. నిత్యావసరాల ధరలు భారీగా పెరడంతో సామాన్యులు విలవిల్లాడుతున్నారు. కొండపైన వెంకన్న రాజకీయ క్రీడలో ఉండగా కొండ కింద రాష్ట్ర ప్రజలకు ఇదే అదునుగా నిత్యావసర ధరలను పండగ సందర్భంగా భారీగా పెంచితే అదుపు చేసే వారెవ్వరు లేరని జనం అంటున్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

సింగ్‌నగర్ : అజిత్ సింగ్ నగర్ 59వ డివిజన్‌లోని ఎమ్.కె.బేగ్ మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ హెచ్.ఎమ్.ఎమ్.ఎస్ ఇమామ్ బాషా, సీనియర్ టీచర్ షేక్ సైదా సాహెబ్‌ను మాస్టర్ మైండ్స్ వారు సోమవారం ఉదయం సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని మొగల్రాజపురంలోని మాస్టర్ మైండ్స్ జూనియర్ కాలేజీలో సర్టిఫికేట్, మొమెంటో, శాలువాతో సత్కరించారు. ఇమామ్ బాషా నగరంలోని వివిధ పాఠశాలలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా, హెచ్.ఎమ్.గా 32 సంవత్సరాలు సర్వీసులో పాఠశాలలకు మౌలిక సదుపాయాలను కల్పించి, అభివృద్ధికి కృషి చేసినందుకు అనేక అవా ర్డులు, సన్మానాలు అందుకున్నారు. సైదా సాహెబ్ ఇటీవల వరకు స్కూల్స్ సూపర్ వైజర్‌గా సేవలను అందించి కమిషనర్, డిఇఒ, ఆర్‌జెడిలచే ప్రశంసలు అందుకు న్నారు. బేగ్ స్కూల్ టీచర్లు, సిబ్బంది, విద్యార్థు లు బాషాకు, సైదాకు అభినందనలు చెప్పారు.'

ఆకులను కలిసిన పల్లంరాజు

ప్రజాశక్తి - భవానీపురం : ప్రముఖ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్‌ను కేంద్ర మాజీ రక్షణ శాఖ మంత్రి ఎం.ఎం. పల్లంరాజు సోమవారం భవానీపురంలోని ఆయన స్వగహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరహరిశెట్టి నరసింహారావు, అన్సారి, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

ఎంపియుపి పాఠశాల హెచ్‌ఎం ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : మండలంలోని శనగపాడు గ్రామ ఎంపియుపి పాఠశాలలో ప్రధానో పాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కుమారి సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఇఒ రవీందర్ నాయక్, మాట్లాడుతూ కుమారి 39 సంవత్సరాల సుధీర్ఘంగా ఉపాధ్యాయురాలుగా పనిచేసి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దారని వారి భవిష్యత్తు పాటుపడిన ఉపాధ్యాయురాలు, అంకిత భావంతో పనిచేసి, ఉత్తమ ఉపాధ్యాయు రాలుగా పేరు సంపాదించారని అన్నారు. ఉద్యోగవిరమణ చేస్తున్న ఆమెను అభినం దించి సత్కరించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రస్తుత ఉపాధ్యాయులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని, విద్యార్థులు వారి మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కోట సురేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాల్ రాజ్,వారి కుటుంబ సభ్యులు, అరుణ్, డాక్టర్ దీప, ఉపాధ్యాయులు, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, సిఆర్‌పిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేస్తున్న కుమారిని సన్మానిస్తున్న దృశ్యం

ఆదాయం సరే.. సౌకర్యాలేవీ..

ప్రజాశక్తి-గన్నవరం : సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గణాంకాలను చూస్తే రూ. కోట్లలో ఆదాయం కన్పిస్తోంది. నిరంతరం క్రయ విక్రయదారులతో కిక్కిరిసిపోయి ఉంటాయి. కానీ అక్కడ కనీసం కూర్చునేందుకే సరిపడ కుర్చీలు ఉండవు. వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ సౌకర్యం అయితే లేనేలేదు. బెంజి కారులో వచ్చి రూ. కోటి పెట్టి భూమి కొనుగోలు చేసి రూ. లక్షల్లో ప్రభుత్వానికి స్టాంప్ డ్యూటీ చెల్లించే వ్యక్తి సైతం చెట్టు కింది విరిగిన కుర్చీలోనో కూర్చోవాల్సిందే. అంతేందుకు సాక్షాత్తూ సబ్ రిజిస్ట్రార్లే బిక్కుబిక్కుమంటూ శిథిలమై పెచ్చులూడి పడుతున్న పైకప్పు కింద కూర్చుని విధులు నిర్వర్తించాల్సిందే. గన్నవరం నియోజకవర్గంలో ఉన్న రెండు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల దుస్థితి కొన్ని దశాబ్దాలుగా ఇలాగే కొనసాగుతోంది. అత్యధిక రాబడి వచ్చే మొదటి అయిదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గన్నవరం ఒకటి. గత ఆర్థిక సంవత్సరంలో రూ.62 కోట్లు స్టాంప్ డ్యూటీ రూపేణా వచ్చింది. పేరుకే సొంత భవనం అయినప్పటికీ 20 ఏళ్ల కిందటే దాదాపుగా శిథిలమైపోయింది. పైకప్పు పెచ్చు లూడి కిందపడుతోంది. దీంతో ఎలాంటి ప్రమాదం జరగకుండా సీలింగ్ వేసి, కాలం వెళ్లదీ స్తున్నారు. పైగా సిబ్బంది. దస్త్రాలకు సరిపడా గదు లేకపోవడంతో ఇరుగ్గా మారింది.

గన్నవరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

అరకొర వసతులతోనే...

సబ్ రిజిస్టారు కార్యాలయం కానుమోలులో కూర్చీలు లేక నిలబడిన ప్రజలు ప్పుడు పెచ్చులూడి పడటం గతంలో ఆందోళనకు గురి చేసింది.దశాబ్దాల కిందటే ఏర్పాటైన కానుమోలు సబ్ రిజిస్ట్రార్ కార్యా లయం ఇప్పటికీ అద్దె భవనంలోనే కొనసాగుతోంది. అది కూడా అరకొర వసతులతోనే కావడం గమనార్హం.

అవసాన దశకు చేరిన భవనంలో కనీసం సిబ్బంది విధులు నిర్వహించుకునేం దుకు సైతం చోటు లేని పరిస్థితి. ప్రహరీ ఇప్పటికే కూలిపోగా, భవనం పైకప్పు పలుచోట్ల దెబ్బతింది. సబ్ రిజిస్ట్రార్ గదిలోనే పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటకు కన్పిస్తున్నాయి. ఫ్లోరింగ్ సైతం కుంగిపోయింది. సిబ్బంది విధుల్లో ఉండగానే అప్పుడు కానుమోలులో శాశ్వత భవనం నిర్మించేందుకు దాత స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు. రెండు దశాబ్దాల కిందటే నిర్మా ణానికి శంకుస్థాపన కూడా చేశారు. కానీ ఈ ప్రక్రియ అక్కడి తోనే ఆగిపోయింది. 2014లో రూ.64 లక్షలు మంజూరైనట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి అప్పట్లో ఉన్నతాధికారులు సైతం స్థల పరిశీలన చేసి పనుల బాధ్యతను ఆర్అండ్‌బికి అప్పగించారు. కానీ రాష్ట్ర విభజనకు ముందు కేటాయించిన నిధులు కావడంతో వాటిని నిలిపేశారు గన్నవరంలో కూడా నెలకొంది. ఇటీవల కూటమి ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాల్లో పోడియంలు తొలగించి, క్రయ విక్రయదారులకు తాగునీరు. ఇతర వసతులు కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ, మిగతా సమస్యలు అలాగే ఉన్నాయి. ఇప్ప టికైనా ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత భవనాలు నిర్మిం చేలా కార్యాచరణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : డీజేఆర్ మెమోరియల్ ద్వారా తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చేస్తున్న సేవలు అభినందనీయమని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు. గణపతి సచిదానంద జ్ఞాన బోధసభ ఆవరణలో సోమవారం డీజేఆర్ మెమోరియల్ దండమూడి చౌదరి ఆధ్వర్యంలో 150 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మట్లాడూతూ కుట్టుమిషన్ల ద్వారా మహిళలకు ఆర్థిక స్వాలంభన సాధ్యపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, కార్యదర్శి కాటూరు శరత్, పార్టీ నాయకులు గుర్నాధం, జంపాన పూర్ణచంద్రరావు పాల్గొన్నారు

రోటరీ యువజనోత్సవాల్లో 'విశ్వభారతి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల స్థానిక రాజేంద్రనగర్‌లోని రోటరీ భవన్లో, రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో జరిగిన రోటరీ యువజన ఉత్సవాలలో 9 క్యాటగిరీలలో ప్రతిభా పరీక్షలు నిర్వహించగా అన్ని కేటగిరీలలోను తమ విద్యార్థులు విజయం సాధించినట్లు విశ్వభారతి ఇంగ్లీషు మీడియం ఛైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ తెలిపారు. సోమవారం పాఠశాలలో ఈ మేరకు విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పోటీలలో విశ్వభారతి చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బహుమతులు సాధించిన విశ్వభారతి విద్యార్థులు

ఎంఎల్‌సి ఓట్ల నమోదు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : గ్రాడ్యుయేట్లు ప్రతిఒక్కరూ ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేయించుకోవాలని గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు నియోజకవర్గ యువ నాయకులు మండల వెంకట్రావు కోరారు. సోమవారం ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కార్యక్రమాన్ని వెంకట్ రామ్ ప్రారంభించారు. తన ఓటు నమోదు దరఖాస్తును నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓట్ల నమోదు పరిశీలకులు రావి సూర్యకిరణ తేజకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఓట్ల నమోదు పరిశీలకులు వెంకట్ మల్లపూడి, రాయపాటి శ్రీనివాసరావు, రావి రత్నగిరి, కోనేరు చంద్రమౌళి, చల్లపల్లి వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

తన ఓటు నమోదును పరిశీలకులు రావి సూర్యకిరణ తేజకు అందజేస్తున్న మండలి వెంకటరామ్

'మీకోసం'లో 140 అర్జీలు స్వీకరణ

మీకోసంలో కలెక్టర్‌కు అర్జీ అందిస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల నుండి అందే అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ డిఆర్ఓ చంద్రశేఖర రావు తో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం 140 అర్జీలు జిల్లా యంత్రాంగం స్వీకరించింది. తొలుత జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మీకోసం అర్జీలు, ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన అర్జీలు, కోర్టు కేసులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ మొత్తం 3,841 అర్జీలు రాగా ఇప్పటివరకు 627 అర్జీలు ఇంకా పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటిని కూడా త్వరగా పరిష్కరించా లన్నారు. ఈ కార్యక్రమంలో కెఆర్ఆర్‌సిఎస్‌డిసి జి శ్రీదేవి, జెడ్పిసిఈఓ కె. కన్నమ నాయుడు, డిఎస్ఓ పార్వతి, డిఎంహెచ్వో డాక్టర్ గీతా బాయి, డిపిఓ అరుణ, డీఈవో తహేరా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు నష్టపోయిన రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలి

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు సంభవించిన వరదల కారణంగా దెబ్బతిన్న రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం, రైతు సంఘం కష్ణా జిల్లా కమిటీల జిల్లా కార్యదర్శులు పి. రంగారావు, గౌరీశెట్టి నాగేశ్వరరావు ప్రతినిధులు కే శివ నాగేంద్రారావు, లక్ష్మణరావు ల ఆధ్వర్యంలో సోమవారం 'మీకోసం'లో జిల్లా కలెక్టర్ డికె బాలాజీ కి వినతి పత్రం అందజేశారు.

కొండాలమ్మ శరన్నవరాత్రి మహోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రసిద్ధి చెందిన వేమవరం శ్రీ కొండాలమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. మండలం లోని వేమవరం శ్రీ కొండలమ్మవారి దేవస్థానంలో అక్టోబర్ 3వ తేదీ నుంచి జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాల ప్రచార గోడపత్రికలను గుడివాడ రాజేంద్ర నగర్ లోని ఆయన స్వగహంలో వెనిగండ్ల రాము సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థానం వేద పండితులు ఎమ్మెల్యే రాముకు వేద ఆశీర్వచనాలు అందజేయగా, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఆకుల కొండలరావు అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అక్టోబర్ మూడో తేదీ నుండి 12వ తేదీ వరకు ఉత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, భక్తులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కపకు పాత్రులు కావాలని కొండలరావు పేర్కొన్నారు. గుడివాడరూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన రావు, పెద్దు వీరభద్రరావు పాల్గొన్నారు.

3 నుంచి దసరా మహోత్సవాలు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణంలో విశిష్టత కలిగిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో అక్టోబర్ 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు నిర్వహి స్తున్నట్లు దేవస్థానం ఈవో కందుల వేణు గోపాలరావు తెలిపారు. సోమవారం దేవస్థాన ప్రాంగణంలో వేణుగోపాలరావు విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది ఉత్సవాలకు దేవదాయ శాఖ ఎటువంటి కమిటీలను నియమించకపోవడంతో దేవాదాయ శాఖ పర్యవేక్షణలోనే ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారు, స్వామి వారి కపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర స్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ అండర్ 17 పోటీలకు గన్నవరం హైస్కూల్ ప్లస్‌కు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయురాలు పి. ఉమాదేవి సోమవారం తెలిపారు. పదవ తరగతి చదువుతున్న పి. అమర్, తొమ్మిదవ తరగతి జి. నాగబాలాజీ, ఆర్. తేజేష్, అలాగే జూనియర్ కళాశాల యమ్.పి.సి ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు పి. కీర్తి, యన్. సాయి నవ్య, మేఘన, టి. చిన్మాయ్యిద్వితీయ సంవత్సరం బైపిసి విద్యార్థిని బి. శ్రీ దుర్గలు విజయవాడ లో జరిగిన జిల్లా స్థాయి పోటీలకు ఉత్తమ ప్రతిభ కనబరచి ఎంపికై వచ్చే నెల 5 వ తేదీ నుండి కర్నూల్ లో ప్రారంభం కానున్న రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో ఈ క్రీడాకారులు కష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తారని ఉమాదేవి తెలిపారు. నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులను ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రోతహించిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్ లను ఉమా దేవితో పాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

పారిశుద్ధ్య కార్మికులపై వేధింపులు ఆపాలి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు బోయి సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నెల రోజులుగా సెలవులు లేకుండా సమయపాలు లేకుండా వరదల్లో ఉన్న ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న మున్సిపల్ కార్మికులకు ఒకరోజు సెలవు పెడితే మూడు రోజులు ఆఫీస్ చుట్టూ తిప్పుతూ కార్మికుల ఇబ్బంది పాలు చేస్తున్న వైఖరి ఆపాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. సోమవారం సితార సెంటర్‌లో పారిశుద్ధ్య కార్మికుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ గౌరవ అధ్యక్షులు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ మూడు నెలల వేతనం బోనస్‌గా కార్మికులకు ఇవ్వాలని, పెండింగ్ హెల్త్ అలవెన్స్ బకాయిలు ఇవ్వాలని సత్యబాబు డిమాండ్ చేశారు. పాడైపోయిన చెత్త సేకరణ బళ్ళ వెంటనే మరమ్మతులు చేయించాలని, యూనిఫామ్, సబ్బులు, చెప్పులు ఇవ్వాలన్నారు. వరదల వలన విధులకు రాలేని కార్మికులకు హాజరువేసి పూర్తి జీతం చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఇటీవల వరదలు వచ్చి ఇబ్బందులు పడుతున్నా డ్యూటీకి రాలేని కార్మికులను విధుల నుండి ఆపిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం పూర్తి సెలవు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దుర్గారావు రాజ్యం, లీలా, దుర్గ, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న బోయి సత్యబాబు

దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.2.05 కోట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి మహామండపం ఆరవ అంతస్తులో సోమవారం దుర్గమ్మ హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. 18 రోజులకు సంబంధించిన హుండీలన లెక్కించగా నగదు: రూ. 2,05,75,873 లు, బంగారం: 266 గ్రాములు, వెండి: 5 కేజీల 562 గ్రాములు భక్తులు హుండీ ద్వారా సమర్పించుకున్నారు. ఆన్‌లైన్ నందు ఈ- హుండీ ద్వారా రూ.75,396లు భక్తులు చెల్లించుకున్నట్లు దుర్గగుడి కార్యనిర్వహణాధికారి కె.ఎస్. రామారావు తెలిపారు. విదేశీ కరెన్సీ ద్వారా : యుఎస్ఏ- 568 డాలర్లు, యుఏఈ- 185 దిర్హమ్స్, ఒమాన్ - 31 రియల్స్, నైజీరియా - 2500 నైరాలు, మలేషియా - 35 రింగేట్లు, ఇంగ్లాండ్ - 20 పౌండ్లు, కెనడా - 40 డాలర్లు, కువైట్ - 1 దినార్, సౌదీ - 5 రియాల్స్, స్కాట్లాండ్ - 10 పౌండ్లు, ఇంగ్లాండ్ - 30 డాలర్లు, ఆస్ట్రేలియా - 50 డాలర్లు, సింగపూర్ - 110 డాలర్లు, మాల్దీవ్స్ - 10 రుఫియాలు, ఖతార్ - 118 రియాల్స్ భక్తులు సమర్పించారు. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ డిప్యూటీ ఈవో రత్న రాజు, దేవాదాయ శాఖ అధికారులు, ఏఈఓలు మరియు ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్-పోలీసు సిబ్బంది, అమ్మవారి సేవాదారులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 సందర్భంగా నూతన ఉత్పత్తులను ఆవిష్కరించినట్లు సంస్థ ఏరియా ప్రతినిధి ఎన్.ఎం.కుమార్ తెలిపారు. నగరంలోని అమెజాన్ స్టోర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. అమెజాన్ సెల్లర్ ప్రోగ్రామ్‌లు కరిగర్, సహేలీ, లోకల్ షాప్స్, లాంచ్‌ప్యాడ్‌లో భాగమైన ఎస్ఎంబీల ద్వారా 9,500 పైగా కంటే ఎక్కువ కొత్త ఉత్పత్తులు ఆవిష్కరించ బడ్డా యని తెలిపారు. అల్బినో, పూల్, ఆజోల్, తాషా క్రాఫ్ట్, ఇతర బ్రాండ్‌లు అమెజాన్ డాట్ ఇన్ లో తమ ప్రత్యేకమైన ఉత్పత్తులను ప్రదర్శిం చనున్నాయి.అని తెలిపారు. ఇల్లు, వంట గది, కిరాణా, దుస్తులు, మరిన్ని విభాగాల్లో 16 లక్షల మంది విక్రేతల నుండి ఉత్ప త్తులను అమెజాన్ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.

అన్న క్యాంటీన్‌కు విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సంక వెంకట్రావు, భాస్కర రావు తండ్రి సంక జనార్దన్ రావు 95వ జన్మదిన సందర్భంగా అన్న క్యాంటీన్‌కు రూ.10వేలు విరాళంగా ఇచ్చారు. ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీరాం రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ కట్ట వెంకట నరసింహారావు, పట్టణ టిడిపి సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ, సంక బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక 39వ డివిజన్ పరిధిలోని గుప్తా సెంటర్ ప్రాంతంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొయ్యాన అప్పారావు కుటుంబానికి పశ్చిమ ఎమ్మెల్యే యల మంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాలతో సోమవారం ఆర్థిక సాయం అందించారు. 39వ డివిజన్ టిడిపి అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణరావు ఎమ్మెల్యే సుజనా దృష్టికి విషయాన్ని తీసుకెళ్లగా సాయం అందించాలని ఎంఎల్ఎ సూచించారు. దీంతో 25 కేజీల బియ్యం, సాయం అందజేశారు. చిట్టినగర్ టేనర్ పేటకు చెందిన కొత్తపల్లి జోసెఫ్ 57 ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు స్మైలీ, అక్షిత. కొన్నేళ్ళ క్రితమే తల్లిని కోల్పోయి ఇప్పుడు తండ్రి మరణంతో ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. 47వ డివిజన్ జనసేన అధ్యక్షులు వెంపల్లి గౌరీశంకర్ ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన కార్యాలయ సిబ్బంది రూ.10వేలు, 25 కిలోల బియ్యం అందజేశారు.

బయోమెట్రిక్ పూర్తి చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఖరీఫ్ సీజన్లో పంటలు సాగుచేసిన రైతాంగానికి ఈకెవై సీ ఆవశ్యకతను వివరించాలని బయోమెట్రిక్ వేలిము ద్రల సేకరణ త్వరగతిన పూర్తి చేయాలని తిరువూరు మండల వ్యవసాయ అధికారిణి పి. పద్మ తెలిపారు. స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతు సేవా కేంద్రం సిబ్బందితో ఆమె సోమవారం సమీక్షా స మావేశం నిర్వహించారు. ఈ- క్రాప్ బుకింగ్ పంట నమో దు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని రైతు సేవాల కేంద్ర సిబ్బంది రైతులకు పంట నమోదు వల్ల ప్రయోజనాలు వివరించాలన్నారు. వేగవంతం చేయా లన్నారు. సేంద్రియ సాగుతో రైతులకు మేలు జరుగు తుందని, ఆయా గ్రామాల పరిధిలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలన్నారు. మండ ల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయలు, ఆకు కూరలు ప్రతి సోమవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్టాల్ ఏర్పాటు చేస్తారని, రసాయన ఎరువులు వేయ కుండా పండించిన కూరగాయలు అందుబాటులో ఉంటాయని, కావలసిన వారు కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎఎలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు చూపుతున్న దృశ్యం

ధరలను నియంత్రించాలని వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు గ్రామంలో మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంలో నిత్యవసరాల ధరలు పెరగడంతో పేదలు అప్పుల పాలవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిత్యావసరాలు, కూరగాయల పెరుగుతున్న ధరలను నియంత్రించే చర్యలు తీసుకొని ప్రజలకు అందుబాటు ధరలలో ఉంచాలన్నారు. ప్రస్తుతం దసరా సందర్భంగా నిత్యావసర సరుకులను ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా అందించాలని కోరారు. వరద బాధితులు జగ్గయ్యపేట ఆర్.టి.సి కాలనీ, పలు ప్రాంతాల్లో ప్రజలకు నిత్యా వసర సరుకులను తక్షణమే అందించాలని కోరారు. తక్షణమే ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న తాత్కాలిక, రోజువారీ ఉద్యోగస్తులకు పెండింగ్ లేకుండా దసరా సందర్భంగా జీతాలు అందించాలని కోరారు.

ఊరేగింపులో పాల్గొన్న టిడిపి నాయకులు

వినాయక నిమజ్జనంలో వివాదం

ప్రజాశక్తి - మైలవరం : జి.కొండూరులోని చెరువు బజారులో వినాయకుని విగ్రహం ఊరేగింపు సందర్భంగా టిడిపిలో అంతర్గత విభేదాలు ఒకసారిగా చెలరేగాయి. ఆదివారం రాత్రి వినాయకుని నిమజ్జన ఊరేగింపు సందర్భంగా టిడిపి నాయకుల అనుచరులు డిజె సౌండ్స్, హిజ్రాలతో నృత్యాలు, భీకర శబ్దాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు ప్రారంభమైన కొద్దిసేపటికి గతంలో ఉమా అనుచరుడిగా పేరు ఉన్న ఒక నాయకుడి అనుచరగణం ఒక్కసారిగా ఎమ్మెల్యే వసంతను నిందిస్తూ, వసంత డౌన్ డౌన్ అంటూ, ఉమాకు జిందాబాద్‌లు కొడుతూ స్వైర విహారం చేశారు. దీనికి ముందు వైసీపీ నాయకులను సైతం దుర్భాషలాడారు. ఈ సమయంలో నందిగామకు చెందిన మైలవరం ఇన్‌ఛార్జ్ ఎసిపి రవి కిరణ్ ఆధ్వర్యంలో వివాదం సద్దుమణిగేలా చర్యలు తీసుకున్నారు.

చేపల చెరువులకు బహిరంగ వేలం

ప్రజాశక్తి - తిరువూరు : మండలంలోని లక్ష్మీపురం పరిధిలోని చెరువుల్లో చేపల పట్టివేతకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయ తీ కార్యదర్శి రవికాంత్ తెలిపారు. గుట్ట చెరువు, అంక మ్మ చెరువు, రావికుంట చెరువుల్లో చేపలను 2 సంవ త్సరాల కాలపరిమితికి అక్టోబర్ 3న ఉదయం 11 గంట లకు బహిరంగ వేలం జరుగుతుందని తెలిపారు. డిఎల్ పి ఓ ఆధ్వర్యంలో జరిగే ఈ పాటలో నిబంధనల మేరకు ధరావత్తు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వివరా లకు పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

బొర్రాకు నివాళి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మాజీ జడ్పిటిసి సభ్యులు దివంగత బొర్రా వెంకటేశ్వరరావు సంస్మరణ కార్యక్రమం కొండపల్లిలో సోమవారం ఆయన నివాసంలో జరిగింది. ఈ సంస్మరణ కార్యక్రమానికి హాజరైన మైలవరం ఎంఎల్ఎ వసంత వెంకటకృష్ణ ప్రసాదు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వరరావు కుమారులు బొర్రా కిరణ్, క్రాంతిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇదే కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డిని పలకరించారు. మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ నివాళులర్పించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు తులసీ రెడ్డి పాల్గొని ఘన నివాళులర్పించారు.

బొర్రా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వసంత, తదితరులు

వెంకట కృష్ణారావు వర్ధంతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఉప్పెన బాధిత దివిసీమ పునర్నిర్మాత, తొలి ప్రపంచ తెలుగు మహాసభల రూపకర్త, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీగా పిలవబడే మండలి వెంకటకృష్ణ రావు 27వ వర్ధంతి సందర్భంగా ఆదివారం అవనిగడ్డలోని గాంధీ క్షేత్రంలో జరిగిన 'ప్రకృతి వైపరీత్యాలు పర్యావరణ పరిరక్షణ రచయితల పాత్ర' అనే సాహితీ సదస్సులో మండలంలోని గండ్రాయి గ్రామానికి చెందిన యువకవి లింగనబోయిన హనుమంతరావు పాల్గొని తన కవితను వినిపించారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అభినందించి జ్ఞాపికను అందజేశారు.

ఆందోళన చేస్తున్న మహిళలు

కొలికపూడిపై చర్యలు తీసుకోవాలని మహిళల ఆందోళన

ప్రజాశక్తి - తిరువూరు : గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావును అసభ్య పదజాలంతో దూషించి ఆయన భార్యను వేధించిన ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే చర్యలు తీసుకోవాలని చిట్టేల గ్రామానికి చెందిన మహిళలు సోమవారం ఆందోళన చేశారు. గ్రామంలోని జి.కొత్తూరు వెళ్లే రోడ్డులో ధర్నా చేపట్టిన మహిళలు ఎంఎల్ఎ అహంకార చర్యలు మాను కోవాలని నినాదాలు చేశారు. మహిళల పట్ల ఎంఎల్ఎ వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

పిఆర్‌టియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మల్లేశ్వరరావు

ప్రజాశక్తి - వత్సవాయి : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంద్రాయితి మల్లేశ్వర రావు అన్నారు. మండలం లోని చిన్న మోదుగు పల్లి గ్రామంలో ఎంపిపి పాఠశాలలో

ఆయన విలేకరులతో మాట్లాడారు. పిఆర్‌టి యు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమి తులైన మల్లేశ్వరరావుకు రాష్ట్ర ప్రెసిడెంట్ డి శ్రీనివాస్, సెక్రటరీ వెంకటేశ్వర, పలు ఉపాధ్యాయులు మల్లేశ్వరరావు అభినందించారు.

రఘునందన్‌కు సన్మానం

ప్రజాశక్తి - తిరువూరు : ఎన్టీఆర్ జిల్లా అభ్యుదయ రచయితల సంఘం కార్య దర్శి, తిరువూరు రచయితల సంఘం అధ్యక్షులు రేపాక రఘునందన్‌ను అవనిగడ్డ శాసనసభ సభ్యుడు మండలి బుద్ధప్రసాద్ ఘనంగా సన్మానించారు. కృష్ణా జిల్లా రచయితల సంఘం 16వ మహాసభ ఆధ్వర్యంలో ప్రప్రథమ తెలుగు మహాసభల రూపకర్త మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు స్మృత్యర్థం ప్రకృతి వైపరీత్యాలు అనే అంశంపై అవనిగడ్డలో నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొని కవితా పఠనం చేసిన రఘు నందన్‌ను సన్మానించారు.

రేపటి నుంచి వ్యర్థాల కళాకృతుల ప్రదర్శన : కలెక్టర్

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : వ్యర్థాల నుంచి విద్యార్థులు తయారుచేసిన కళాకృతుల ప్రదర్శనకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్లో విద్య, మున్సిపల్, గిరిజన తదితర శాఖ అధికారులతో అక్టోబర్ 2న నగరంలోని నోబుల్ కళాశాల గ్రౌండ్స్‌లో నిర్వహించాల్సిన విద్యార్థుల కళా ప్రదర్శన (ఆర్ట్ ఎగ్జిబిషన్) కార్యక్రమంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా నగరంలోని నోబుల్ కళాశాల గ్రౌండ్స్ లో విద్యార్థులు వ్యర్థాల నుంచి తయారు చేసిన కళాకృతులను ఆ రోజు ప్రదర్శించనున్నారని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఇందులో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఒక కేటగిరి, అదేవిధంగా ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ, టిటిసి విద్యార్థులు మరొక కేటగిరీగా ఏర్పడి తయారుచేసిన తమ కళాకృతులను ప్రదర్శిస్తారన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు తోడ్పాటు అందించిన ఉపాధ్యాయులకు అదే రోజున నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారిణి తాహెర సుల్తానా, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఝాన్సీ లక్ష్మి, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారులు

- ప్రయాణీకుల తీవ్ర ఇబ్బందులు

బుద్దవరంలో రోడ్డుపై గోతుల్లో నిలిచిన నీరు

బూతిమిల్లిపాడు వద్ద రోడ్డు దుస్థితి

ప్రజాశక్తి-గన్నవరం : నిత్యం వందల మంది ప్రయాణించే బుద్దవరం నుండి బూతిమిల్లిపాడు వయా తరిగొప్పల,మానికొండ రోడ్డును పాలకులు నిర్లక్ష్యం తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు అసౌకర్యంగా ఉన్నా పట్టించుకో కుండా జాప్యం చేస్తు న్నారు. వర్షాలకు రహదారి చిత్తడిగా మారి రాకపోకలకు అసౌకర్యంగా ఉంటోంది. తరిగొప్పల వైపు నుంచి వచ్చే వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. రాత్రి సమయంలో కనిపించక పోవడం వల్ల వాహనాలు దిగబడిపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుద్దవరం వంతెన దిగి తరిగొప్పల రహదారిలోకి వెళ్లేట ప్పుడు బూతిమిల్లి పాడు దాటిన తర్వాత పెద్ద పెద్ద గుంతలు ఉన్నాయి. ఇక్కడ తరచూ వాహనదారులు పడిపోయి గాయాల పాలవుతున్నారని స్థానికులు వాపోతున్నారు.రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. పొలాల్లోకి వెళ్ళేందుకు ట్రాక్టర్లు తిరగబడ తాయని భయానికి గురవుతున్నారు. ఈ రోడ్డు బాగు చేయడానికి గత ప్రభుత్వం టెండర్లు పిలిచి శంకుస్థాపన చేసిన కాంట్రాక్టర్ పనులు చేయకుండా వెళ్లిపోయారు. దీంతో రోడ్డు అభివద్ధి కథ మొదటికి వచ్చింది. చిరుజల్లులు పడుతుండడంతో రోడ్లపై గోతులు పెద్దవిగా మారుతున్నాయి. సుమారు 15 కిలోమీటర్ల లెక్కన రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. ఈ సమస్య పరిష్కరించేలా నూతన ప్రభుత్వం, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పోషణ్ అభియాన్ సంబరాలు

బంటుమిల్లి మండలంలో...

ప్రజాశక్తి - హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : బాపులపాడు మండలం వీరవల్లి ఆర్‌పిహెచ్ కాలనీ ఎంపీపీ స్కూల్లో పోషణ్ అభియాన్ సంబరాలు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మాదేవి, ఉపాధ్యాయురాలు సువర్ణలత పాల్గొన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన వంటకాలను వండించి గర్భిణీలు, బాలింతలకు చూపించి ఎలా వండాలో అవగాహన కల్పించారు. అనంతరం వీరవల్లి సెక్టార్ లో పనిచేస్తున్న 27 మంది అంగన్వాడీ వర్కర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ రమాదేవి, హేమలత, బి ఇందిరకుమారి, కె సుహాసిని, లలితకుమారి (నారాయణపురం), కె. హేమలత, నాగమణి, రాజీ, కష్ణకుమారి, భాగ్యకుమారి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** కత్తివెన్ను మండలం లక్ష్మీపురం సెక్టర్ లెవిల్లో లక్ష్మీ పురం విలేజ్ సెంటర్లో పోషణ్ అభియాన్ ముగింపు సభ సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపి సముద్ర వీణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాగవమ్మ, పద్మ, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

నిత్యావసరాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాము

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - నందివాడ (గుడివాడ) : వరదల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడికి మద్దతుగా నిలిచిన దాతలు అలాగే స్వచ్ఛంద సంస్థలకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ధన్యవాదాలు తెలియజేశారు. నందివాడ మండలం చేదుర్తిపాడులో వరద ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు యాహూ కంపెనీ ఉద్యోగులు అందించిన నిత్యా వసరాలను ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే రాము సోమ వారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయ కులు చేపూరు జగన్ మోహన్ రావు, యాహూ కంపెనీ దేవరపల్లి వినయ్, ప్రభుకాంత్ బెజ్జం, రామకష్ణారెడ్డి చల్ల, సర్పంచ్ బొల్లం వేణుగోపాలరావు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచన విధానం మార్గదర్శకం కావాలి

అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ : అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం కావాలని 1టౌన్ సిఐ కొండపల్లి శ్రీనివాస్, ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజులు అన్నారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ మెమోరియల్ భవనంలో బాబా సాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ గుడివాడలో పర్యటించి 78 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 1టౌన్ సిఐ శ్రీనివాస్‌తో కలిసి పొంగులేటి మాట్లాడుతూ అంబేద్కర్ గుడివాడ ప్రాంతాన్ని 1944వ సంవత్సరంలో సందర్శించి అలి వేలాంబ బాలబాలికల హాస్టల్, భవనానికి శంఖుస్థాపన చేశారన్నారు. ఆయన ఆశయం దళితులు రాజ్యాధికారం సాధించడమేనన్నారు. ఈ సమావేశంలో మెండా కిరణ్, నీలం ప్రభాకార్, దారం నాగేంద్ర, జిల్లా కార్యదర్శి బొడ్డు విల్సన్‌బాబు, బెజ్జం సువర్ణరాజు, దోనే కోటిబాబుపాల్గొన్నారు.

వేలం పాటలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం సంవత్సర కాల పరిమితి గాను సీల్డ్ టెండర్ ద్వారా వివిధ కేటగిరిలో లైసెన్స్ హక్కునకు వేలంపాటలు నిర్వహించారు. రాతి నాగశిలలు సరఫరా చేయుటకు, భక్తులు సమర్పించిన చీరలు 489, పంచెలు మొత్తంగా కోసూరువారిపాలెంకు చెందిన ననకా సాయి వెంకట్ వేలంద్వారా పొందారు. ఆర్జిత సేవలో ఉపయోగించు ఆవు పెరుగు సప్లై చేయుటకు మోపిదేవికి చెందిన గుప్త దక్కించుకున్నారు. ఈ వేలంపాటలో ఆలయ ఉపకమిషనర్, కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాద రావు , మచిలీపట్నం దేవాదాయ శాఖ తనిఖీ అధికారి శ్రీనివాసరావు, ఆలయ సూపరిడెంట్ బొప్పన సత్యనారాయణ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అండర్-14 పోటీలకు కార్తీక్ ఎంపిక

ప్రజాశక్తి-కోడూరు : స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఎస్‌జిఎఫ్ వారు నిర్వహించిన నియోజకవర్గ స్థాయిలో అండర్ -14 బాలుర విభాగంలో కోడూరులోని రవితేజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన కొరివి కార్తీక్ (7వతరగతి విద్యార్థి) ఎంపికైనట్లు పాఠశాల డైరక్టర్ వల్లభనేని వరప్రసాద్ తెలిపారు. అక్టోబర్ నెలలో నిర్వహించే జిల్లా స్థాయి స్థాయి పోటీలలో విద్యార్థి అవనిగడ్డ నియోజకవర్గం తరుపున పాల్గొంటాడని తెలిపారు. విద్యార్థికి శిక్షణనిచ్చిన పాఠశాల ప్రిన్సిపాల్ కొరివి అనిల్ కుమార్ విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని అభినందించారు.

యువిఆర్ స్కూల్ ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాలలో ఎన్నారై గొర్రెపాటి రంగనాథ బాబు తన తల్లిదండ్రులు పేరుతో రూ.75 లక్షలతో నిర్మించిన యువిఆర్ స్కూల్‌ను ప్రారంభించారు. పిహెచ్‌సి డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌళిక వస్తువులను కల్పించాలని ఎన్నారై రంగనాథ బాబు దృష్టికి తెచ్చారు. దీంతో రంగనాథ బాబు స్పందించి రూ. లక్ష నిధులతో పిహెచ్ సి అభివద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రె పాటి వెంకట రామకృష్ణ , గొర్రెపాటి ఫౌండేషన్ ప్రతినిధి కొండ పల్లి రామకృష్ణ, ప్రిన్సిపల్ లోయ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అనిల్‌కుమార్‌కు గుర్రం జాషువా పురస్కారం

ప్రజాశక్తి - గుడివాడ : సామాజిక అసమానతలపై కలం ఝులిపించిందిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని మొవ్వ మండల పశు సంవర్థక ఏడి డా ఎంఎస్‌వి దివాకర్ పేర్కొ న్నారు. సోమవారం స్థానిక శ్రీనివాసమహల్ సెంటర్‌లోని వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన సాహిత్య వేత్త డి.అనిల్‌కుమార్‌కు గుర్రం జాషువా సాహితీ స్ఫూర్తి పురస్కారం-2024ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోగంటి గాంధీబాబు, చోరగుడి ఇశ్రాయేలు, సమితి సమన్వయ కర్త డి.ఆర్.బి ప్రసాద్, సాహితీ వేత్తలు మోకా మాధవరావు, దుగ్గిరాల ఆనందమోహన్‌బోసు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

వెంకటేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-పమిడిముక్కల : మామిడిపల్లి మాజీ సర్పంచ్ ఆముదాలపల్లి వెంకటేశ్వరరావు గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని పమిడిముక్కల వైస్ ఎంపీపీ గంజాల సీతా రామయ్య కొడమంచిలి మహేష్ అన్నారు. వెంకటేశ్వరరావు వర్థంతి సందర్భంగా సోమవారం మామిడిపల్లి గ్రామంలో నాయకులు ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు యలమంచిలి గణేష్, తొట్లవల్లూరు జడ్పిటిసి జొన్నల రామ్మోహన్‌రెడ్డి, పమిడిముక్కల ఎంపీటీసీ గురు వింద పల్లి వంశీ, వైసిపి నాయకులు ఏనుగు మస్తాన్ రావు, చంద్రపాల్, మినుగురి శ్రీనివాసరావు, బొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రావెళ్లకు సత్కారం

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యులుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన రావెళ్లకు అభినందన సభ సోమవారం పాఠశా లలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం యుటిఎఫ్, డిటిఎఫ్ తదితర అనుబంధ సంఘాల ఉపాధ్యాయులు, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొని రావెళ్లను శాలువాలతో సత్కరించారు. యుటిఎఫ్ నాయకులు కుంపటి రాజేంద్ర ప్రసాద్, ఎంఈఓ 1 బొడ్డు శ్రీనివాస్, ఎంఈఓ 2 కొల్లూరు సురేష్, గ్రామ సర్పంచ్ కొల్లూరు అనూష పాల్గొన్నారు.

కార్మికులకు కుక్కర్లు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : వైఎస్ఆర్ చారిటీస్ ఆధ్వర్యంలో సోమవారం గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు గ్రామ పంచా యతీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు కుక్కర్లు పంపిణీ చేశారు. వై.ఎస్ఆర్ చారిటీస్ ట్రస్ట్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

పెండింగ్ జీతాలను తక్షణమే విడుదల చేయాలి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపల్ కార్మికులకు పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలో గల మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కార్యాలయంలో సి అండ్ డిఎంఎ ఎం.హరి నారాయణన్‌ను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కొండపల్లి ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్మికులకు నాలుగు నెలలుగా బకాయి ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన సి అండ్ డిఎంఎ ఎం హరి నారాయణన్ కొండపల్లి ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిశీలించి త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సిఐటియు నాయకులు తెలిపారు.

జీతాలు ఇవ్వకుంటే బిక్షాటన : ఉమామహేశ్వరరావు

సోమవారం రాత్రి కొండపల్లి మున్సిపల్ కార్మికుల మచ్చర్ షెడ్‌కి వచ్చి కార్మికుల బాధలను కే ఉమామహేశ్వరరావు అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంపై మంచి ప్రభుత్వం వెంటనే స్పందించి మంగళవారానికి జీతాలు విడుదల చేసే ఏర్పాటు చేయాలని, లేకుంటే అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున మున్సిపాలిటీ పరిధిలో పనులు నిలిపివేసి ప్రజల వద్దకు వెళ్ళి భిక్షాటన చేసి వంటావార్పు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీ ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో లేదని దీనికి కారణం పాలకవర్గం లేకపోవడం, వచ్చిన కమిషనర్లు బదిలీలు అవ్వటం, వేలిముద్రలు వేసే అధికారం లేకపోవడం కార్మికులకు శాపంగా మారిందని ఈ పరిస్థితిని చక్కదిద్దకపోతే పని బంద్ కు పిలుపు నిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు జ్యోతి బస్, మండల కార్యదర్శి మహేష్, కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కార్యదర్శి సురేష్ కోశాధికారి కష్ణ ఉపాధ్యక్షులు దేవుళ్ళ వర్కర్స్ ప్రసాదు లక్ష్మణరావు, మహిళా వర్కర్స్ నాగమణి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

కలశనాయుడుకు ఆసియా ఐకాన్ అవార్డు

కలశనాయుడిని అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : నగరానికి చెందిన కలశ నాయుడుకు ఆసియా ఐకాన్ – 2024 అవార్డు లభించింది. కలశనాయుడు మేడపురెడ్డి పదకొండేళ్లకే చిరు ప్రాయంలోనే పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేయడంతో పాటు ఏదైనా అంశంపై అనర్గళంగా మాట్లాడగలుగుతుంది. ఈ సందర్భంగా కలశ నాయుడు మేధస్సుకు మెచ్చిన ఎంతో మంది ప్రశంసించారు. ఈ నెల 26, 27 తేదీల్లో శ్రీలంకలో జరిగిన ఆసియా ఐకాన్ 2024 సదస్సులో ఈ అవార్డును అందచేశారని తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నగర ప్రముఖులు చిన్నారి కలశనాయుడును అభినందించారు.

ఫ్లిప్‌కార్ట్ పండుగ సీజన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్స్ అయిన ఫ్లిప్కార్ట్ తమ ఫ్లిప్‌కార్ట్ కస్టమర్ల కోసం ముందస్తు యాక్సెస్తో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ద బిగ్ బిలియన్ డేస్ (టిబిబిడి) ఆఫర్లు ప్రారంభించినట్లు ఫ్లిప్ కార్ట్ ప్రతినిధి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మొబైల్స్, ఫుడ్ అండ్ న్యూట్రిషన్ గ్రూమింగ్ కేటగిరీలలో పెరుగుతున్న డిమాండ్‌తో పాటు, ముందస్తు ట్రెండ్లు పండుగ సీజన్ను ఆశాజనకంగా సూచిస్తున్నాయన్నారు. మొబైల్స్, ఎలక్ట్రానిక్స్, భారీ గృహోపకరణాలు, ఫ్యాషన్, బ్యూటీ, హోమ్ ప్రొడక్టు వంటి కేటగిరీలతో మొత్తం కస్టమర్ సెంటిమెంట్ సూచిస్తున్నా యన్నారు. అన్ని ఫ్లిప్ కార్ట్ స్టోర్లలో ఆఫర్లు అందుబాటులో ఉంటాయని అన్నారు.

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా అఫ్రఫున్నిసా బేగం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా అఫ్రఫున్నిసా బేగం సోమవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా నిర్వహించిన బదిలీల భాగంగా కాకినాడ జిల్లా సామర్లకోట ఏపీ బేవరేజెస్ డిపో నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులు కళాశాలలో ఉన్న సదుపాయాలను అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతంగా ఎదగటానికి కృషి చేయాలని హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాలలో కొత్తగా డిగ్రీలో చేరిన విద్యార్థులకు 'దీక్షారంబ్' పేరుతో పరిచయ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ సుమారు ఆరు దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన విద్యాసంస్థగా కేబీఎన్ కళాశాల విజయపథంలో ముందుకు సాగుతుందన్నారు. అటానమస్, నాక్ ఏ డబుల్‌ప్లస్ గ్రేడ్‌తో రాష్ట్రంలో ఉన్న పెద్ద కళాశాల్లో ఒకటిగా కేబీఎన్ కళాశాల ఉందన్నారు. క్రీడా, సారస్వత, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాల ద్వారా అదనపు అర్హతలను సంపాదించాలని సూచించారు. వాటితో పాటు అనదపు డిప్లొమో వంటి కోర్సులను చేయటం ద్వారా మరిన్ని విజయాలను సాధించవచ్చని వివరించారు. క్రమశిక్షణ, ఆడపిల్లల భద్రత అంశాల్లో రాజీపడమని, కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. సీనియర్ అధ్యాపకులు కే. ప్రకాష్, బీవీ మనోహర్‌బాబులు అటానమస్ విధానంలో పరీక్షలు, మార్కులు, గ్రేడ్లు తదితర అంశాలను వివరించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపాల్ పీవీఎ రమేష్ ప్రసంగించారు.

మాట్లాడుతున్న నారాయణరావు

బిఎల్ఎస్‌పై అవగాహన అవసరం

ఆయుష్ హాస్పిటల్స్ శిక్షణలో ఛైర్మన్ రమేష్ బాబు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : సమాజంలో ఉన్నప్రతి ఒక్కరూ బిఎల్ఎస్ (బేసిక్ లైఫ్ సపోర్టు)పై శిక్షణ పొంది ఆపదలో ఉన్నవారిని రక్షించి సహకరించాలని ఆయుష్ హాస్పటల్స్ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు అన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా నగరంలోని ఆయుష్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో బిఎల్ఎస్ (బేసిక్ లైఫ్ సపోర్టు) పై అవగాహనా కార్యక్రమం సోమవారం ఆసుపత్రి ఆవరణలో జరిగింది. ఈసందర్భంగా హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ వై.రమేష్ బాబు మాట్లాడుతూ బిఎల్ఎస్‌లో శిక్షణ పొంది సాటివారు ప్రమాదంలో ఉన్నపుడు రక్షించి ప్రమాద తీవ్రతను తగ్గించి దగ్గరగా ఉన్న హాస్పటల్‌కు తీసుకువెళ్లి చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఆయుష్ హాస్పటల్స్ గుండె వైద్య విభాగం అధిపతి డాక్టర్ పి.ఎస్.శ్రీనివాస చౌదరి మాట్లాడుతూ బిఎల్ఎస్ ట్రైనింగ్ తీసుకోవడం వలన గుండెపోటు వచ్చి ప్రమాదంలో ఉన్న వారికి సిపిఆర్ ద్వారాప్రాణాంతకమైన పరిస్థితి నుండి కాపాడే అవకాశాలు ఉంటాయని అన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ఇలాంటి శిక్షణ శిబిరాల్లో పాల్గొని సమాజానికి ఉపయోగకరంగా ఉండాలని కోరారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.ఎల్.వి.గ్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ తరుణ్ చౌదరి, డాక్టర్ పావని బిఎల్ఎస్‌పై ప్రయోగాత్మక శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయుష్ హాస్పటల్ సిఎవో ఎం జయలక్ష్మీ పలువురు వైద్యులు, వైద్య విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది

శిక్షణ ఇస్తున్న దృశ్యం

ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ సెక్రటరీ, ఇఓ

దసరా మహోత్సవాలకు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి ఆహ్వానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై కొలువైఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఈ నెల 3వ తేదీ నుండి జరగనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్‌ను దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు కమిషనర్ ఎస్. సత్యనారాయణ, ఈవో కె.ఎస్. రామారావు సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిఎస్‌కి వేదపండితుల ఆశీర్వదించనం కల్పించి, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటంను అందించారు.

విశ్వనాథ్ చిత్రాలతో 'సత్యం సుందరం' పోల్చొచ్చు

సక్సెస్ మీట్‌లో హీరో కార్తీ, దర్శకుడు ప్రేమ్ కుమార్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సత్యం సుందరం చిత్రాన్ని విశ్వనాథ్ నిర్మించిన చిత్రాలతో పోల్చుకోవచ్చు అని ప్రముఖ హీరో కార్తీ అన్నారు. బావా బావమరుదుల సన్నిహిత్యాన్ని ఈ చిత్రం ద్వారా చూపించామని తెలిపారు. తాను నటించిన చిత్రాన్ని విజయవంతం చేసినందుకు తెలుగు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నగరంలో సత్యం సుందరం చిత్ర బృందం సోమవారం సందడి చేసింది. సత్యం సుందరం చిత్ర విజయోత్సవ వేడుకల్లో భాగంగా చిత్ర యూనిట్ విజయవాడలోని ఓ ప్రముఖ హోటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర కథానాయకుడు కార్తీ మాట్లాడుతూ మూవీ నీ బ్లాక్ బస్టర్ చేసినందుకు తెలుగు ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ రావడంతోనే అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2018లో విజయవాడకి వచ్చానని, మరల సత్యం సుందరం మూవీ సక్సెస్ మీట్‌కి వచ్చానని చెప్పారు. ఈ చిత్రాన్ని తన అన్న సూర్య వదిన జ్యోతిక నిర్మించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాననీ, ఈ చిత్రంలో సీనియర్ నటుడు అరవిందస్వామితో కలిసి నటించిన చాలా సంతోషంగా ఉందన్నారు. మంచి కథ దొరికితే తెలుగు చిత్రంలో కచ్చితంగా నటిస్తాననీ అన్నారు. ఈ చిత్రం విశ్వనాథ్ నిర్మించిన చిత్రాలతో పోల్చుకోవచ్చనీ చెప్పారు. బావా బావ మరుదుల సన్నిహిత్యాన్ని ఈ చిత్రం ద్వారా చూపించామన్నారు. ఖాకీ 2, సర్దార్ 2, వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకి రానున్నాయనీ, యుగానికి ఒక్కడు పార్ట్ 2 దర్శకుడు ఒప్పుకుంటే కచ్చితంగా చేస్తాననీ చెప్పారు. తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా ఈ చిత్రాన్ని డబ్బింగ్ చేసామన్నారు. గుంటూరు, విజయవాడ, అమరావతి చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ఉన్న ఊర్లు అన్ని ఈ చిత్రంలో చూపించామనీ చెప్పారు. అనంతరం చిత్ర దర్శకుడు సి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అందమైన దృశ్యకావ్యం సత్యం సుందరమని అన్నారు. ఈ చిత్రంలో హీరో కార్తీ, నటుడు అరవిందస్వామి తమ పాత్రలకు జీవం పోశారని పేర్కొన్నారు.. థియేటర్స్‌లో ఈ చిత్రాన్ని చూసిన ప్రేక్షకులకు ఒక మధురానుభూతి కలుగుతుందని తెలియజేశారు. సత్యం సుందరం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న కార్తీ

వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శనార్థం ప్రముఖ చలనచిత్ర కథానాయకుడు కార్తీ మరియు 'సత్యం సుందరం' మూవీ చిత్రం బందం సోమవారం అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనం కల్పించి, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.